

పోలంపల్లి
శాంతాదేవి



హరినారాయణ, నాగేంద్రం న్న నాటి స్నేహితులు. ఇద్దరూ ఏభయ్యో లో పడినా చెక్కుచెదరని స్నేహం వాళ్ళది

ఒకరోజు,

బట్టలషాపులో కూర్చున్న హరినారా ణ దగ్గరికి చెమటలు క్రక్కుతూ వ డు నాగేంద్రం.

"ఏమిటంత హడావిడిగా వస్తున్నా ?" అడిగాడు హరినారాయణ.

"నేను మహబూబ్‌నగర్‌లో హైస్కూ లో చదువుతున్న రోజుల్లో సుమతి అని ఒ మె. నా క్లాసులో ఉండేది. ఇప్పుడామెకు పెళ య్యి ఇద్దరు పిల్లలు. అమ్మాయి పెద్దది - ళ్ళి యిపోయిందట. అబ్బాయి జయంత్ - ళ్ళి కాలేదట. నిన్న ఇక్కడ ఒకపెళ్ళికి వ ్రం దట. నేనిక్కడే ఉంటున్నానని ఎవరివల్లో లి ని మా ఇల్లు వెదుకుతూ వచ్చింది. వాళ ్బా యిని చూస్తేనాకు ముచ్చటేసింది. లా అందంగా ఉన్నాడు. ఇంజనీరింగ్ చదివ ట. నాకు చప్పున మన స్వరూపు గుర్తువచ్చి ది! నీతో చెబుదామని పరిగెత్తుకువచ్చాను. ు? స్వరూపను చూపించేద్దామా? సుమతి పు ఉదయంవెళ్ళిపోతుందట."

"చెట్టమీదే విస్తళ్ళుకుట్టినట్టుగా నీ డే పెళ్ళిళ్ళుచేస్తావా ఏమిటి? ముందుకూర్చో"

నాగేంద్రం చెప్పులు విడిచి షాపు కి వచ్చి మెత్తగా పరుపుమీద కూర్చున్నాడు

"స్వరూప తల్లి వాళ్ల అన్నకొడుక్కు ్యా లమకొంటున్నది. బయటి సంబంధానికి. మ ఒప్పుకోదనుకుంటాను."

"అన్నకొడుకా? ఏంచదివాడేమి ?" నాగేంద్రం ముఖలో కొంచెం నిరుత్సాహం ు చేసుకొంది.

"ఇంటరు తప్పాడు."

"ఆస్తిపాస్తులేపాటి?"

"ఏంలేవు! మామూలు సంసారం!"

"మరి? నువ్వు లక్షాధికారివి! నీకు ది ఒక్కగానొక్కపిల్ల! మరీ అంతసాదాసీదా వి కిచ్చి చేస్తావా?"

"క్రొత్తవాళ్ళయితే ఎలాంటి వాళ్ళు ్రొ ర్తనని నీ చెల్లెలు రాజేశ్వరి భయం! త గా ళ్ళలో పడేస్తే నిశ్చింత! ఇక ఆస్తి విషయ ం టావా? మా ఆస్తిపాస్తులు మాతద నంతరం కూతురు, అల్లుడికే చెందుతాయికదా"

"మీకు కావలసిన వాళ్లన్న ఒ ఇది తప్ప ఇంకే అర్హతాలేనివాడికి బంగారు బొమ్మ లాంటిపిల్ల నివ్వడం నాకేం నచ్చలేదు హరీ! స్వరూప డిగ్రీ చేస్తూందా? డిగ్రీఛాయలకైనా రానివాడికిస్తే ఎన్ని సమస్యలైనా తలెత్తుతాయి! ముఖ్యంగా పిల్లవాడిలో ఇన్‌ఫీయారిటీ కాంప్లెక్స్ చొరబడిందంటే - అది సంసారంగా ఉండదు! నరకమౌతుంది! ఇక నీ ఆస్తి నీ త దనంతరమైనా, ఉండగానైనా... పుట్టింటి సంపదతో అత్తింటి వైభోగం అనుభవించాలని ఏ ఆడపిల్ల కోరుకోదు! పిల్లనిచ్చాక తనవాళ్ళను కొన్న వాళ్ళు పరాయిగా మారి పిల్లను యమచెర పెట్టిన సంఘటనలు ఎన్నిలేవు? సుమతి నాకు తెలిసినంతవరకు మంచిమనిషి. సోషల్ టైప్! వెనుకలక్షల ఆస్తి మూలుగుతూంది! నువ్వు అనవసరభయాలు పెట్టుకోవద్దు! లక్షణమైన సంబంధాన్ని కాదనకు!"

"మరి... రాజేశ్వరి?"

"నువ్వింకేం ననగకు! పిల్లను వాళ్ళయితే చూడనీ! పిల్ల నచ్చితే చెల్లెమ్మకి నచ్చజెప్పే బాధ్యతనాది! ఇలాపెళ్ళి చూపులని ఇంట్లో ఎంచెప్పకు! నా చిన్నప్పటిస్నేహితురాలు పరిచయం చేద్దామని తీసుకు వచ్చానని చెబుతాను. స్వరూపచేత కాస్త ఫలహారం, టీ ఇప్పించి మర్యాద చేయించావంటే, ఆ తరువాత కథ నేను నడుపుతాను."

షాపులో తన అసిస్టెంట్‌ని కూర్చోబెట్టి ఇంటికి వచ్చాడు హరినారాయణ.

గంట తరువాత సుమతినీ, ఆమె కొడుకు జయంత్‌ని తీసుకువచ్చాడు నాగేంద్రం. పెళ్ళి చూపులన్న విషయం సుమతికీ, జయంత్‌కీ చెప్పే తీసుకువచ్చాడు. నాగేంద్రం చెప్పినట్టుగానే కూతురి చేతే పలహారంప్లేట్లూ, టీ ఇప్పించాడు హరినారాయణ. "కూర్చో, స్వరూపా!" సుమతి చిరునవ్వుతో అంది.

స్వరూప ఇంచుక సిగ్గుతో ఆమెప్రక్కన సోఫాలో కూర్చొంది.

"ఏం చదువుతున్నావమ్మా?"

"బి.కాం. చదువుతున్నానండీ."

"కథలూ, సీరియల్స్ చదివే అలవాటుందా?" జయంత్‌నుండి వచ్చింది ఈసారి ప్రశ్న.

"ఏదైనా పత్రిక కనిపిస్తే త్రిప్పేయడం తప్పితే చదివే అలవాటంతగాలేదు."

"సినిమాలు? మీ ఫేవరేట్ యాక్టర్‌పేరు చెప్పండి!"

"అబ్బే! ఫేవరేట్ అంటూ నాకెవరూలేరు! సినిమాలు పిచ్చికూడా నాకంతగా లేదు! ఎప్పుడైనా అమ్మతో వెళ్ళి చూస్తానంతే!"

"అయితే చాలా బుద్ధిమంతురాలైన అమ్మాయివన్నమాట!"

తరువాత నాగేంద్రం సుమతి తమ చిన్నప్పటిస్కూల్‌విషయాలుఒకమధురస్మృతులుగా నెమరు వేసుకొన్నారు. ఆనాటి మేష్టార్ల గురించీ, సహాధ్యాయుల గురించీ, ఇప్పుడు ఎవరెవరు ఎక్కడున్నదీ, ఏంచేస్తున్నదీ...

దాదాపు గంట తరువాత లేచారు సుమతి వాళ్ళు.

వాళ్ళని పెళ్ళిఇంటికి పంపించి నేరుగా హరినారాయణ ఇంటికే వచ్చాడు నాగేంద్రం.

"సుమతికీ, ఆమె కొడుక్కీ మన స్వరూప బాగా నచ్చిందిరా! వాళ్లు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి వెళ్ళారు! వరకట్నం, కానుకలగురించి కూడా ఆమెకు పెద్దగా పట్టింపులేదట, మరి అబ్బాయి గురించి నీఅభిప్రాయం ఏమిటి?"

"పిల్లాడికేం? బంగారంలా ఉన్నాడు. చదువుకు చదువు, అందానికి అందం! వాళ్ళమ్మ కూడా చాలామంచి మనిషిలా కనిపించింది! ఇప్పుడు వచ్చినచిక్కంతా నీ చెల్లెలిదగ్గరే!"

"చెల్లెమ్మ సంగతినేను చూచుకొంటానన్నాను కదా? ముందు మనస్వరూప సంగతి కనుక్కుని... అమ్మా! స్వరూపా!"

"ఏమిటి, అంకుల్?"

"సుమతి ఆంటీని, ఆమెకొడుకుని చూశావుకదా? వాళ్ళమీద నీఅభిప్రాయం ఏమిటి? ముఖ్యంగా, ఆమెకొడుకుమీద?"

"ఆ కాస్సేపట్లో ఎవరిమీదైనా ఏం అభిప్రాయం ఏర్పడుతుంది, అంకుల్?"

"పెళ్ళి చూపులు కాస్సేపే ఉంటాయమ్మా! గంటలుగంటలు ఉండవు!"

"ఏయ్, అంకుల్? వాళ్ళని పెళ్ళి చూపులకు తీసుకువస్తున్నానని ముందే ఎందుకు చెప్పలేదు?"

"ఇప్పుడేమైందని?"

"సిగ్గులేకుండా అతడితో ఎలా మాట్లాడానో! నాబట్టలుకూడా అంతబావుండలేదు!"

"పెళ్ళిచూపులంటే ఇలాగే జరగాలన్నాడు జయంత్! పెళ్ళి చూపులనగానే గంగిరెద్దులా అలంకరించుకొని, సిగ్గుల కుప్పైపోతూ బూజు పట్టిన ఆ పద్ధతికంటే నిన్న ఇల చూడడమే బాగుందన్నాడు జయంత్. ఒకరినొకరు చూసుకొన్న తర్వాత స్వేచ్ఛగా, స్నేహపూర్వకంగా మాట్లాడుకోవడమే మంచిది! నువ్వు అతడికి బాగా నచ్చావు! ఇక నీ సంగతి చెబితే, తరువాత కథనేను నడుపుతాను!"

"పొండి, అంకుల్!"

"నువ్వు నచ్చావని చెప్పడానికి జయంత్ ఏం సిగ్గుపడలేదు తెలుసా?"

"సిగ్గు మగవాళ్ళకి సింగారం కాదని అతడికి తెలిసి ఉంటుంది!"

"అయితే, ఈ సింగారంలో అంగీకారం దాగి ఉన్నట్టేనా?"

"పొండి, అంకుల్!" స్వరూప ముఖం చేతుల్లో దాచుకొని పారిపోయింది.

నాగేంద్రం అక్కడే వున్న స్నేహితుడివైపు తిరిగాడు. "చూశావు కదా నీ కూతురి ముఖం? జయంత్ గురించి అడగ్గానే ముఖం మతాబులా వెలిగిపోవడంలేదూ?.

"స్వరూపకి నచ్చడం, నీకూ నాకూ నచ్చడం ముఖ్యంకాదు! స్వరూప తల్లికి నచ్చాలి!"

"మీ ఇద్దరి విషయం తెలిస్తే నేను రాజేశ్వరి విషయం చూసుకొంటాను."

"ఆ నాకూ నచ్చింది సంబంధం!

రాజేశ్వరం లోపల వంటప్రయత్నంలో వుంది.

ఏంచెల్లమ్మా! రాత్రి వంటకి ఇప్పుడే మొదలుపెట్టావా?

"ఈ బంగాలాదుంపచేసి, తరువాత వేడిగా అన్నంవండేయొచ్చని!"

"ఇందాకానేను తీసుకొచ్చినవాళ్ళమీదనీ అభిప్రాయం ఏమిటమ్మా?"

"బాగుందన్నయ్యా!" వాళ్ళమీద అభిప్రాయం కల్పించుకోవాల్సినంత అవసరం ఏమిటి? వాళ్ళేమైనా మనింటికి మళ్ళీ మళ్ళీ వచ్చేవాళ్ళా?"

"నువ్వు రావాలనుకొంటే మళ్ళీమళ్ళీ ఎందుకురారమ్మా?"

"చిత్రంగా మాట్లాడుతున్నావిరోజు! ఒక్క క్లాసులో చదువుకొన్న మీరే ఇరవయ్యేళ్ళ తరువాత కలుసుకొన్నారు!"

"నేనన్నది నీకింకా అర్థంకాలేదన్నమాట! నేను వాళ్ళని నా స్నేహితురాలు, నా స్నేహితురాలి కొడుకు అని పరిచయం చేయడానికే తీసుకురాలేదు! మన స్వరూపను చూపిద్దామని తీసుకు వచ్చాను! ఎలా ఉన్నాడంటావు అబ్బాయి?"

"అబ్బాయి ఎలావుంటేనేం? స్వరూపకి బయటి సంబంధంచేయాలనుకోలేదు! మా అన్నయ్య కొడుకు వేణుకివ్వాలని ఎప్పటినుండో అనుకొంటున్నాం. ఈ సంగతి మీ స్నేహితుడు చెప్పలేదా?"

"చెప్పారుగాని బొత్తిగా చదువులేనివాడికి స్వరూపనివ్వడం నాకేం నచ్చలేదమ్మా! అయిన సంబంధమని చేస్తే అనక కలతలు, కలహాలు రావని గ్యారంటీ ఏమిటి? ఆస్తి పాస్తులు కూడా అట్టేలేవని విన్నాను. పిల్లనంత అపురూపంగా పెంచుకొని... అలాంటిచోట ఇవ్వడం... మల్లెపువ్వుని ముళ్ళకంచెలోకి విసిరినట్టుగా అవుతుందేమోనని నాఅభిప్రాయం!"

"ప్రేమలకీ, ఆప్యాయతలకీ ఆస్తిలేకపోవడం అడ్డుకాదన్నయ్యా! మావేణుకి చదువులేదేమోగాని మంచిమనసుంది. ఇక మాఆస్తి తక్కువేంలేదు. మాకున్నదంతా కూతురికి అల్లుడికే కదా?"

"పిల్లని తెలియనిచోట ఇవ్వడానికి భయపడ్డం సహజమేగాని [illegible] దుర్మార్గులే అవుతారని గ్యారంటీ లేదుకదమ్మా? ఈ జయంత్ విషయమే తీసుకో! ఇంజనీరుగా చేస్తున్నాడు. మంచి స్ఫురద్రూపి. వెనుక బోలెడంత ఆస్తి. ముఖ్యంగా మన స్వరూపకి నచ్చినవాడు!"

"ముందు ఒక్కమాట మాకు చెప్పకుండా వాళ్ళని తీసుకురావడం నువ్వు చేసిన పొరపాటన్నయ్యా! స్వరూపకి ఎప్పుడో సంబంధం నిశ్చయమైంది!" ఆవిడ మరోమాటకి అవకాశం లేకుండా ఖచ్చితంగా చెప్పి బంగాళాదుంపని కత్తిపీటకి బలిచేయడంలో మునిగిపోయింది.

రాజేశ్వరిని ఒప్పించగలనన్న ఆశ సన్నగిల్లింది నాగేంద్రానికి.

గది ఇవతలినుండి భార్య అభిప్రాయం విన్న హరినారాయణ, నాగేంద్రం బేలముఖంతో బయటికి రాగానే, "చూశావా, ఆవిడ ఎంతపట్టుదలగా ఉందో? అనవసరంగా పెళ్ళిచూపులని వాళ్ళని తీసుకురావడం, స్వరూపకి చెప్పడం అదీఇదీ చేశావు!" అన్నాడు మందలింపుగా.

"చెల్లెమ్మ మరీ ఇంతగట్టిగా ఉంటుందనుకోలేదు? జయంత్ అందం, చదువు, ఉద్యోగం ఆవిడ మీద ఏ ప్రభావమూ చూపలేదంటే నాకు విచారంగావుంది? ముఖ్యంగా మన స్వరూపది బ్యాడ్‌లక్ అనిపిస్తుంది!"

"పెళ్ళిళ్ళు స్వర్గంలో నిర్ణయమౌతాయట! నువ్వు అనవసరంగా వర్రీ అవకు! స్వరూపకి ఆ అబ్బాయిరాసి పెట్టలేదంతే!"

* * *

ప్రశాంతమైన సరోవరంలోకి ఎవరో అల్లరిచిల్లరిగా ఓరాయిని విసిరినట్టుగా అయింది స్వరూప విషయంలో ఈ సంఘటన. 'జయంత్ మీద నీ అభిప్రాయం ఏమిటి?' అని నాగేంద్రం అడిగిన క్షణంనుండి స్వరూపను తీయటి ఊహలు చుట్టుముట్టాయి! మనస్సంతా అతడి అందమైన రూపం నిండిపోయింది. మన్మథుడు మొదటిసారిగా వలపుబాణాన్ని ఆమెమీదికి గురిపెట్టాడు.

తల్లి తన అన్నకొడుక్కివ్వాలన్న పట్టుద



లతో నాగేంద్రం తెచ్చిన సంబంధాన్ని తిరస్కరించడం ఆమెకు శరాఘాతమే అయింది. కాని, తనబాధను ఎలా బయటపెట్టాలో తెలియడంలేదు! సిగ్గు ఆమెకు సంకెళ్ళు తొడిగింది.

ఆ పిల్లకు ఆ పూట తిండి సహించలేదు. ఆకలిలేదని చెప్పి వెళ్ళిగదిలో పడుకొంది.

హరినారాయణ రాత్రి ఎనిమిదింటికి షాపు మూసి ఇంటికి వచ్చారు. కాళ్ళుకడుక్కొని భోజనానికి కూర్చోబోతూ అడిగారు. "స్వరూప తిని పడుకొందా?"

"ఆకలిలేదని చెప్పి వెళ్ళి గదిలో పడుకొంది" చెప్పింది రాజేశ్వరి.

"ఆకలెందుకులేదు? మస్తీచేసిందా?"

"ఏమో!"

హరినారాయణ గారు [illegible] కూతుర్ని [illegible] "ఏం తల్లీ! ఒంట్లో బావుండలేదా?" [illegible] చూశారు ఒళ్ళు వెచ్చబడిందేమోనని. బుగ్గమీద తడితడిగా తాకి ఉలిక్కిపడ్డారు. "ఎందుకమ్మా ఏడుస్తున్నావు? మీ అమ్మ కోప్పడిందా?"

"ఊహూ"

"మరి?"

"ఏంలేదు?"

"[illegible] నాన్నారితల్లి కళ్ళల్లో కన్నీరా?" కూతురి బుగ్గలమీద కన్నీటిని తుడుస్తూ అన్నారు. "చెప్పు! ఏంజరిగిందో చెప్పు, తల్లీ!"

స్వరూపకి తల్లి దగ్గరకంటే తండ్రి దగ్గర ఎక్కువ చనువు "నాకు..నాకు.. వేణు బావను చేసుకోవాలని లేదు, నాన్నా!" దుఃఖం గొంతులో [illegible] గద్గదికంగా అంది.

"మరి?"

"..."

"చెప్పమ్మా!"

"..."

"అంకుల్ తెచ్చిన సంబంధం చేసుకోవాలనివుందా?"

సిగ్గుపడితే లాభంలేదు! చెప్పకపోతే నాన్నకెలా తెలుస్తుంది?.. స్వరూప తనసర్వశక్తులీ కూడదీసుకొని తలూపింది.

"సరే! నేను మీ అమ్మకి నచ్చజెప్పడాని ప్రయత్నిస్తాను! నువ్వుముందులే భోజనానికి!"

"ఆకల్లేదు, నాన్నా!"

"నువ్వు తినకపోతే నేనూ తినలేనమ్మా చెప్పు! మీ నాన్నని ఉపోషం పడుకోబెడతావా?"

తండ్రిచెయ్యందుకొని లేచింది స్వరూప.



"నువ్వునాకు లేనిబాధ తెచ్చిపెట్టావుకదరా, నాగేంద్రం?" ఒకరోజు నాగేంద్రాన్ని పట్టుకు దులుపుతున్నట్టుగా అన్నారు హరినారాయణ. "స్వరూపకేమో జయంత్ మీద మనసువడింది. రాజేశ్వరేమో తన అన్నకొడుక్కే ఇవ్వాలని పట్టుబట్టింది! తల్లీ కూతుళ్ళ మధ్యన నేను నలుగుతున్నాను! ఇటు నచ్చజెప్పి స్వరూప మనసు మళ్ళించలేను! అటువాళ్ళమ్మ పట్టుదల సడలించలేను?"

"చెల్లెమ్మకు మరీ ఇంతపట్టుదల దేనికట?"

"తన ఆస్తీతనపిల్లా ఇంకెవరో పరాయి వాళ్ళకి కాకుండా తనవాళ్ళకే కావాలని!"

"పెధవాస్తి కావాలంటే తనపుట్టింటి వాళ్ళకి రాసిచ్చుకోమను! పిల్లను మాత్రం జయంత్‌కి ఇమ్మను!"

"అసలు నువ్వు పెట్టిన కుంపటి ఇది! ఈ పెళ్ళి చూపులు, ఈ తతంగం జరక్కపోతే స్వరూప తన మామ కొడుకును కాదనేందుకుండేది కాదు! ఆ డిగ్రీపూర్తి అవుతూనే ముహర్తం పెట్టించేవాళ్ళం! కిక్కురుమనకుండా ఆపెళ్ళి చేసుకొనేది!

"మన స్వరూపకి మంచి సంబంధం, ముఖ్యంగా ఈడూజోడైన వాడు పడాలనే తాపత్రయం తోనే ఈపని చేశాను. రాజేశ్వరికిది సమస్యగా పరిణమిస్తుందని ఎంతమాత్రం అనుకోలేదు. నువ్వు రాజేశ్వరికి నచ్చజెప్పి ఈ పెళ్ళి జరిగేట్టుచేస్తే బాగుండేది!"

"ఆమె గుండెనొప్పి మనిషి! ఆమె మనసుకి కష్టం కలిగేది ఏదైనా జరిగితే మంచమెక్కుతుంది! డాక్టర్లు, మందులు, హైరానా! నేనేమైనా నచ్చజెప్పితే స్వరూపకి మాత్రమే చెప్పగలను! నువ్వో ఓసారి ఇంటికివచ్చి స్వరూపకి నచ్చజెప్పు!"

"సరే!"

ఆసాయంత్రం స్వరూపనిచూసిన నాగేంద్రం విస్తుపోయాడు. బాగా చిక్కిపోయి కళ్ళల్లో

కాంతి తిరిగి కనిపించింది. జయంత్ ప్రేమిస్తే ఇలా జరుగుతుంది! జయంత్ తనెంత పనిచేశాడు!

"జరిగిందేదో జరిగింది, స్వరూపా! నాన్న చెప్పినట్టువినడమే నీధర్మం! ఆరోగ్యం అంతమంచిది కాదుకదా? మనసు కష్టపెట్టకు!"

"మనస్సంటే, మనిషంటే ఆట అంకుల్? ఎలాచెబితే అలావినడానికి! ళ్ళంటూ చేసుకొంటే జయంత్‌నే చే టాను!"

"అలా అంటే ఎలాగమ్మా?"

"అదంతే, అంకుల్! మీరంతా ఎక్కువ బలవంతపెడితే నా ప్రాణంవది తుపాకీ తూటాలా తగిలింది స్వరూ నాగేంద్రం వివర్ణమైన ముఖంతో, "ఆ ఆలోచనే రానికమ్మా!" అన్నాడు.

*    *

ఒకరోజు సాయంత్రం హరినా నాగేంద్రం దగ్గరికి గాబరాగా పరిగెత్తుకు డు. "ఇంట్లో స్వరూప కనిపించడంలేదు నిన చోటల్లా వెదికి ఇక్కడికి వస్తున్నా

"ఇంట్లో తల్లీ కూతుళ్ళకేమైనా జరిగి

"ఆ అబ్బాయినే చేసుకొంటానని చెప్పిందట! తల్లేమో చచ్చినా ఈ ఒప్పుకోనందట. ఈమె మధ్యాహ్నం ప లేచి చూస్తే ఇంట్లో స్వరూపలేదట!"

'భగవంతుడా!' నాగేంద్ర ము యింది. ఆపిల్ల ఏ బావో చెరువో దుకదా? "నేనుబస్‌స్టాండ్ వైపువెళ మరో వైపు వెళ్ళు, హరీ!" నాగేం కాళ్ళతో కదిలాడు. ఎవరికైనా స్వర అడుగుదామంటే భయం! ఈడొచ్చి ఇంట్లో కనిపించలేదంటే ఎంత

"ఎక్కడికీ అలావరుగుపెడు వెంకటాచలం అన్న ఆయన ప్రశ్నించాడు. వెంకటాచలం మంచిస్నేహితుడు. ఇలా స్వరూ డంలేదని చెప్పాడు నాగేంద్రం.


"అరే! ఆపిల్ల బస్‌స్టాండ్‌లో క పించింది! ఇలా సంగతని తెలిస్తే చ్చేద్దునే!"

'అమ్మయ్య! ప్రాణాలతో ఉందిక భయంతీరిపోయింది నాగేంద్రానికి.

*    *

ఇది జరిగిన కొద్దిరోజుల తరువా రోజు సుమతి నుండి ఉత్తరం వచ్చిం ద్రానికి జయంత్‌కి సంబంధాలమీ ధాలు వస్తున్నాయని, స్వరూప విషం దని!

ఏదీ దాచకుండా ఉత్తరం రాశాడు తల్లితో పోట్లాడి ఆపిల్ల మీ దగ్గరికి లని బస్‌స్టాండ్‌కి కూడా వచ్చిం




నచ్చజెప్పి ఇంటికి తీసికెళ్ళానని రాశారు.

"మీ ఊరి బస్‌స్టాండ్‌కి వస్తే ఏమిటి లాభం? మా ఊరి బస్‌స్టాండ్ వరకూ రమ్మను ధైర్యం చేసి ఆ తరువాత ఆపిల్ల కథ సుఖాంతంచేసే బాధ్యతనాది!" అని జవాబురాసింది సుమతి.

కాని, రాజేశ్వరిని ఒప్పించేసరికి అలస్యమైపోయింది?

కూతురి పెళ్ళి సమస్య రాజేశ్వరి గుండె నొప్పిని, ఎక్కువచేసి మంచం ఎక్కించింది. వచ్చేప్రాణం పోయ్యేప్రాణం అన్నట్టుయింది!

ఆమెకొద్దిగా కోలుకొన్న తరువాత నెమ్మదిగానచ్చజెప్పాడు హరినారాయణ. నాగేంద్రం సరేసరి! రోజూ డ్యూటీ వేసుకొన్నట్టుగా వచ్చి ఆమెను పోరుతూనే ఉన్నాడు

చివరికి ఒకరోజున తన అంగీకారాన్ని తెలియజేసింది రాజేశ్వరి.

ఒక మంచిరోజున నాగేంద్రాన్ని వెంటపెట్టుకొని సంబంధాన్ని ఖాయంచేసుకు వద్దామని బయల్దేరాడు హరినారాయణ.

*    *    *

మామిడాకు కట్టిన బంగాళాముందు పని వాళ్ళు హడావిడిగా తిరుగుతున్నారు. ఇంటి ఆవరణలో అయిదారుకార్లు ఆగివున్నాయి.

"ఏమిటి ఈ రోజు ఇంట్లో?" బయటకనిపించిన నౌకర్ని అడిగాడు నాగేంద్రం.

"చిన్నబ్బాయిగారికి కర్నూల్‌వాళ్ళు నిశ్చయం చేసిపోవడానికి వచ్చారుకదయ్యా! అదీవిశేషం!" చెప్పాడు నౌకరు.

తాము బయల్దేరుతుంటే చాలారోజుల తరువాత నవ్వుముఖంతో కనిపించిన కూతురు గుర్తువచ్చింది హరినారాయణకి! జయంత్‌కి మరో సంబంధం కుదిరిందని తెలిస్తే ఆ నవ్వు శాశ్వతంగా ఆరిపోతుందేమో– హరినారాయణకు గుండెలో కలుక్కుమన్నట్టుగా అయింది!

ముఖంలో నెత్తురు చుక్కలేనట్టుగా అయినా స్నేహితుడి చెయ్యందుకొని విగ్రహంగా వెనుదిరిగాడు నాగేంద్రం!

అతడి మనస్సంతా ఒకే ఆలోచన! స్వరూపని ఇక ఎలారక్షించుకోవాలని!

*